క్లుప్తంగా

సుందర పట్టణంగా తీర్చిదిద్దుకుందాం



వ్యర్థాలు తొలగిస్తున్న చైర్‌పర్సన్, కౌన్సిలర్లు

పెద్దపల్లిరూరల్: స్వచ్ఛత, పరిశుభ్రత పనులను పకడ్బందీగా నిర్వహించి స్వచ్ఛ పెద్దపల్లిగా తీర్చిదిద్దుకుందామని మున్సిపల్ చైర్మన్ మమతారెడ్డి కోరారు. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలోని బస్‌స్టాండ్, రైల్వేస్టేషన్, మినీట్యాంకు బండ్ (ఎల్లమ్మచెరువు) ప్రాంతాల్లో చెత్త, చెదారం శుభ్రం చేశారు. ఎల్లమ్మ చెరువులో ఉన్న వ్యర్థాలను కౌన్సిలర్లు పోతని పురుషోత్తం, చంద్రమౌళి తదితరులతో కలిసి తొలగించారు. అనంతరం మట్టి గణపతులను పంపిణీ చేశారు. కమిషనర్ వెంకటేశ్, మెప్మా పీడీ శ్రీనివాసరెడ్డి, మేనేజర్ శివప్రసాద్ ఉన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగస్వాములు కావాలి



మొక్క నాటుతున్న చైర్‌పర్సన్ సునీత

సుల్తానాబాద్: స్వచ్ఛత సర్వేక్షణ్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై, పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీతగౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బస్‌స్టాండ్ ఆవరణలో ఇండియన్ స్వచ్ఛత లీగ్ సీజన్–2లో భాగంగా బస్‌స్టాండ్ ఆవరణను శుభ్రం చేశారు. అనంతరం మొక్కలు నాటారు. అనంతరం ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, వైస్‌చైర్మన్ బిరుదు సమత, కౌన్సిలర్లు కూకట్ల గోపి, గుర్రాల శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు సాజిద్ పాల్గొన్నారు.

మేడిపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం

జ్యోతినగర్: రామగుండం కార్పొరేషన్ మూడో డివిజన్‌లోని మేడిపల్లిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రెండోసారి ఎమ్మెల్యేగా కోరుకంటి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి బుర్ర శంకర్‌గౌడ్, మేడిపల్లి గ్రామ బూత్ కన్వీనర్, కోకన్వీనర్ సింగం మల్లికార్జున్‌గౌడ్, ముసిపట్ల రాజు, నాయకులు గోలివాడ చంద్రకళ, స్వప్న, కంక రాజు, చంద్రయ్య, శ్రీనివాస్, రాజబాబు, ప్రశాంత్, శంకర్, వామన్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ తీర్మానం చేయాలి

గోదావరిఖనిటౌన్: హైదరాబాద్‌లో జరుగుతున్న కాంగ్రెస్ సీడబ్ల్యూసీ సమావేశాల్లో ఎస్సీల ఏబీసీడీల వర్గీకరణ బిల్లు కోసం తీర్మానం చేసి పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక కార్పొరేషన్ ఆవరణలో చేపట్టిన 9వ రోజు రిలే నిరాహార దీక్షల్లో నాయకులు కాసిపేట రాజయ్య, ముల్కల శ్రావణ్‌కుమార్ ఆదివారం హాజరయ్యారు. నాయకులు జనగామ శివరామకృష్ణ, రంజిత్, కృష్ణంరాజు, పూసల శంకరయ్య, రత్నం రవీందర్, ఈదునూరి కొమురయ్య, మధునయ్య, ఎస్కె ఫారూఖ్, గోపాల్, చందు పాల్గొన్నారు.

బీఎస్పీతోనే పేదలకు మేలు



సమస్యలు తెలుసుకుంటున్న దాసరి ఉష

పెద్దపల్లిరూరల్: బీఎస్పీ అధికారంలోకి వస్తేనే పేదలకు మేలు కలుగుతుందని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష అన్నారు. పట్టణంలోని బందారికుంట (19వ వార్డు)లో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పలు ప్రాంతాలకు చెందిన నాయకులు పార్టీలో చేరగా ఆమె కండువా కప్పి ఆహ్వానించారు. నాయకులు ఎండీ రియాజ్, అరుణ, అఖిల, శారద, బబ్లు, అజీం, కొమురయ్య తదితరులు ఉన్నారు.

బహుజన కమిటీ ఎన్నిక

ముత్తారం: మండలంలోని అడవిశ్రీరాంపూర్‌లో ఆదివారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బహుజన కులాల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బహుజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు భూపెల్లి మొగిళి, మండల అధ్యక్షుడు ఊట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. సర్పంచ్ తుంగాని సమ్మయ్య, మాజీ సర్పంచ్ దుబాసి దేవేంద్రశ్రీనివాస్, నిమ్మతి రమేశ్, గట్టు రమేశ్, మద్దెల దివాకర్ పాల్గొన్నారు.



సుల్తానాబాద్: జెండా వందనంలో చైర్‌పర్సన్



గోదావరిఖని: బీజేపీ ఆధ్వర్యంలో..



జ్యోతినగర్: హిందూవాహినీ కార్యకర్తలు



జూలపల్లి: మండల కేంద్రంలో..



రామగుండం: బీఆర్‌ఎస్ శ్రేణులు



కాల్వశ్రీరాంపూర్: కూనారంలో..



కమాన్‌పూర్: బీజేపీ ఆధ్వర్యంలో..



జ్యోతినగర్: జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



యైటింక్లయిన్‌కాలనీ: కాంగ్రెస్ నాయకులు

జాతీయ జెండా ఆవిష్కరణ

పెద్దపల్లి జిల్లావ్యాప్తంగా పెద్దపల్లి, మంథని, రామగుండం నియోజకవర్గాల్లో ఆదివారం ప్రభుత్వ కార్యాలయాల్లో, ఆయా పార్టీల కార్యాలయాల్లో జాతీయ సమైక్యతా, విలీన దినోత్సవం, విమోచన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. - సాక్షి నెట్‌వర్క్

మట్టి వినాయకుల పంపిణీ



యైటింక్లయిన్‌కాలనీ: మట్టి గణపతుల పంపిణీ



పెద్దపల్లిరూరల్: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో..



మంథని: విగ్రహాలు పంపిణీ చేస్తున్న నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ: పర్యావరణ పరిరక్షణలో భాగంగా సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యైటింక్లయిన్‌కాలనీలో సోమవారం మట్టి గణపతి ప్రతిమలను ఆర్జీ–2 ఏరియా ఎస్ఎంఎస్ ప్లాంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ నూక రమేశ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి పాల్గొన్నారు. అలాగే 19వ డివిజన్ న్యూమారేడుపాక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు గైడ్ టీచర్ జగదీశ్వర్ ఆధ్వర్యంలో మట్టితో వినాయకులను తయారు చేసి మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు.

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని ప్రగతినగర్ ప్రాంతంలో ఆదివారం శ్రీనిధిచిట్స్ సౌజన్యంతో ఉచితంగా మట్టి గణపతులను పంపిణీ చేశారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు సాదుల వెంకటేశ్వర్లు, క్లబ్ సభ్యులు కరుణాకర్, బాబురావు, అశోక్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి, రాజగోపాల్, మూర్తి, రాంరెడ్డి ఉన్నారు. పట్టణంలోని గాయత్రీ విద్యానికేతన్ విద్యార్థులు మట్టి గణపతులను తయారు చేసి పర్యావరణంపై అవగాహన కల్పించారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

మంథని: వినాయక చవితి సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ప్రధాన చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. మంథని మండల, మున్సిపల్ ప్రచార కమిటీ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు పోలు శివ, జిల్లా అధికార ప్రతినిధి ఇనుముల సతీశ్, మున్సిపల్ కౌన్సిలర్లు పెండ్రు రమ, హనుమంతు ఉన్నారు.

ఐఎన్‌టీయూసీ యూనియన్‌పై విమర్శలు మానుకోవాలి

జ్యోతినగర్: రోజుకో పార్టీ మారే నాయకుడు ఐఎన్‌టీయూసీ యూనియన్‌పై విమర్శలు చేయడం మానుకోవాలని రామగుండం రీజియన్ కాంట్రాక్టు వర్కర్స్ అండ్ కన్‌స్ట్రక్షన్ లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి భూమల్ల చందర్, గణపతి, సోమిరెడ్డి, జమీల్ సంయుక్త ప్రకటనలో హితవు పలికారు. కార్మిక సంఘం ఎన్నికలకు అన్ని యూనియన్లు రావాలని, ఐఎన్‌టీయూసీ బలం ఏంటో నిరూపించుకుంటామని తెలిపారు. జాతీయ స్థాయి నాయకుడు బాబర్ సలీంపాషా చర్చల్లో లేకపోతే కార్మికుల ఒప్పందం జరిగేదా అని గుర్తు చేసుకోవాలని సూచించారు.

సంక్షిప్త వార్తలు

✦పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

గోదావరిఖనిటౌన్: పట్టణంలోని మమత పాఠశాలలో 1984 నుంచి 2004 వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక మార్కండేయకాలనీలోని లక్ష్మీ ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విద్య నేర్పిన గురువులను సన్మానించారు. సమ్మెట కుమారస్వామి, మనోజ్, గంగాధర్, మేకల రమేశ్, ఆచార్యులు, ఎడ్ల నాగరాజు, స్వర్ణలత, సులోచన పాల్గొన్నారు.

✦ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్ష

పాలకుర్తి: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష ఆదివారం రెండో రోజుకు చేరుకుంది. మండల తహసీల్దార్ కార్యాలయంలో చేపట్టిన ఈ దీక్షా శిబిరంలో మండల ఇన్‌చార్జి దశరథం, సాయిలు, మనోహర్, నరేశ్, రాజుకుమార్ పాల్గొన్నారు.

✦మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

పాలకుర్తి: మండలంలోని పుట్నూర్ గ్రామానికి చెందిన కొడిపల్లి శ్రీనివాస్ కుటుంబాన్ని ఆదివారం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పరామర్శించారు. కేశోరాం సిమెంట్ కర్మాగారంలో విధులు నిర్వహించే శ్రీనివాస్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. శ్రీనివాస్ మృతిచెందిన మూడు రోజులకే అతని తల్లి కూడా మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి వారికి రూ.10వేలు అందజేశారు. నాయకులు పున్నం సాగర్, అల్లం రాజయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

✦ఉచిత వైద్య శిబిరానికి స్పందన

సుల్తానాబాద్: మున్సిపల్‌లో వైద్య ఆరోగ్యశాఖ మున్సిపల్ పరిధిలోని పూసాల 13, 14వ వార్డుల్లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అంతకుముందు సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత, కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

✦పారుపల్లిలో రోడ్డు వెడల్పు పనులు

ముత్తారం: మండలంలోని పారుపల్లిలో ఆదివారం సాయంత్రం రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని చేపట్టారు. సర్పంచ్ పర్శ లక్ష్మి ఆధ్వర్యంలో స్థానిక యూత్, గ్రామస్తుల సహకారంతో రోడ్డు వెడల్పు కోసం అడ్డుగా ఉన్న ఇంటి గోడలను కూల్చివేశారు.

✦గృహలక్ష్మిపై నిలదీసిన గిరిజనులు

ముత్తారం: గృహలక్ష్మి పథకంలో ఇల్లు లేని అర్హులైన తమకు ఎందుకు మంజూరు చేయలేదని మండలంలోని ఓడేడ్‌కు చెందిన గిరిజనలు ఓ బీఆర్‌ఎస్ నేత, ప్రజాప్రతినిధిని ఆదివారం నిలదీశారు. గ్రామంలో గృహలక్ష్మిలో మంజూరైన లబ్ధిదారుల పేర్లు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడంతో గిరిజనులు ఆ నేతను నిలదీయడానికి వెళ్లారు. గిరిజనుల ఆందోళనను గమనించిన ఆ నేత తమ ఇంటి ఆవరణలోకి పిలిపించుకొని అందరికి దఫాల వారీగా గృహలక్ష్మి ఇల్లు వస్తాయని పేర్లు రాసుకొని శాంతింపజేశారు.

✦శివాలయంలో మొక్కల పెంపకం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం రాగినేడులోని శ్రీనాగలింగేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం పూజకు అవసరమయ్యే మొక్కలు నాటారు. రాష్ట్ర పోలీస్‌హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ సొంతగ్రామమైన రాగినేడులో ఇటీవల ఆలయాన్ని నిర్మించారు. కుమారస్వామి, కనకయ్య, తిరుపతి, జగన్నాథం, కుమార్, లక్ష్మణ్ ఉన్నారు.

✦కాలనీల్లో దోమల స్ప్రే

సుల్తానాబాద్: సీజనల్ వ్యాధులు రాకుండా ఉండేందుకు కాలనీల్లో దోమల స్ప్రే చేస్తున్నట్లు కమిషనర్ మల్లికార్జున్ తెలిపారు. ఆదివారం మున్సిపల్ పరిధిలో గట్టెపల్లి–నీరుకుల్ల రోడ్డు తో పాటు కాలనీల్లో ఆటో ట్రాలీ ద్వారా స్ప్రే చేయించారు. కౌన్సిలర్ గొట్టం లక్ష్మి, నాయకులు మహేశ్, రాజు తదితరులు ఉన్నారు.

✦సభకు తరలిన పార్టీ శ్రేణులు

ధర్మారం: హైదరాబాద్‌లోని రాజీవ్‌గాంధీ ప్రాంగణంలో ఆదివారం జరిగిన విజయభేరి సభకు ధర్మారం మండలం నుంచి కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ధర్మపురి నియోజకవర్గ నాయకులు గజ్జెల స్వామి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, మద్దెల రవీందర్, బొల్లి స్వామి ఆధ్వర్యంలో నాయకులు తరలివెళ్లారు.

జూలపల్లి: మండల కేంద్రంతో పాటు గ్రామాల నుంచి కాంగ్రెస్ నాయకులు ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన కాంగ్రెస్ బహిరంగ సభకు తరలి వెళ్లారు.

ఊరూరా స్వచ్ఛతాహీ సేవా



పెద్దకల్వలలో ప్రతిజ్ఞ చేస్తున్న గ్రామస్తులు

పెద్దపల్లిరూరల్: స్వచ్ఛత, పరిశుభ్రతపై అవగాహన పెంచేలా ఊరూరా స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జెడ్పీ సీఈఓ శ్రీనివాస్ తెలిపారు. పెద్దపల్లి మండలం అప్పన్నపేటలో సర్పంచ్ చీకటి స్వరూప, ఎస్‌బీఎం రాఘవులు, ఎంపీడీఓ రాజు, ఎంపీఓ సుదర్శన్‌తో కలిసి పాల్గొన్నారు. పెద్దకల్వల గ్రామపంచాయతీ వద్ద ప్రజలతో స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేయించారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

రామగిరి: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని కల్వచర్ల, రత్నాపూర్ సర్పంచ్‌లు గంట పద్మ, పల్లె ప్రతిమ తెలిపారు. ఆదివారం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లోని వీధుల వెంట తిరుగుతూ పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. పంచాయతీ సెక్రటరీలు శ్రీనివాస్, రమ్య, వార్డుసభ్యులు బూస బాపన్న పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు సహకరించాలి



మట్టి ప్రతిమలు పంపిణీ చేస్తున్న రాజ్‌కుమార్

సుల్తానాబాద్: పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మట్టి వినాయకులనే పూజించాలని యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ రాజ్‌కుమార్ అన్నారు. ఆదివారం సుల్తానాబాద్ పట్టణంలోని గాంధీనగర్‌లో ఫౌండేషన్ ఆధ్వర్యంలో 1500 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ప్రధాన కార్యదర్శి తుమ్మ నిశాంత్, ఉపాధ్యక్షుడు కామని రాజేంద్రప్రసాద్, కార్యవర్గ సభ్యులు శెట్టి శ్రీనివాస్, ఎల్లంకి సంపత్, అర్చకుడు మహేశ్ పాల్గొన్నారు.

సెప్టెంబర్ 17 తెలంగాణ విద్రోహ దినమే

జ్యోతినగర్: సెప్టెంబర్ 17 ముమ్మాటికీ విద్రోహ దినమే అని న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు ఐ.కృష్ణ అన్నారు. ఆదివారం ఎన్టీపీసీ రామగుండం ఆటోనగర్ ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో తెలంగాణ విద్రోహ దినం సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు చేసిన ఉద్యమంలో 300మంది విప్లవకారులు ఊచకోత కోయబడ్డారని, అనేక మంది క్షతగాత్రులుగా మారారన్నారు. వీటన్నింటినీ పరిశీలించగా సెప్టెంబర్ 17 విద్రోహ దినమే అన్నారు. జిల్లా నాయకులు చిలుక శంకర్, నరేశ్, మల్లేశ్, దుర్గయ్య, బుచ్చయ్య, రాయమల్లు, రాజయ్య, కొమురయ్య, రాయమల్లమ్మ, వసంత్, మురళి పాల్గొన్నారు.

అమరులను మరిచిన యాజమాన్యం



ఆర్‌ఎఫ్‌సీఎల్‌లో అమరవీరుల స్తూపం

ఫెర్టిలైజర్‌సిటీ: ఎఫ్‌సీఐ కర్మాగారంలో 1990 సెప్టెంబర్ 17 సెకండ్ షిఫ్ట్‌లో గ్యాస్ లీకైన ఘటనలో 9 మంది కార్మికులు అమరులయ్యారు. ఎఫ్‌సీఐ ప్రమాదం జరిగి 33ఏళ్లు పూర్తయింది. ఎఫ్‌సీఐ యాజమాన్యం ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల జ్ఞాపకార్థం స్తూపం ఏర్పాటు చేసింది. ప్రమాదంలో మరణించిన కార్మికులను ఆర్‌ఎఫ్‌సీఎల్ యాజమాన్యం, కార్మిక సంఘాల నాయకులు నివాళులు అర్పించలేదని ఎఫ్‌సీఐ మాజీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. 2022లో ఆర్‌ఎఫ్‌సీఎల్ కర్మాగారంలో ఉద్యోగ నియామకాల్లో కొన్ని కార్మిక సంఘాల నాయకులు పాత్ర ఉండడంతో ఆర్‌ఎఫ్‌సీఎల్ యాజమాన్యం వైపు నాయకులు కన్నెత్తి చూడడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చందర్

పాలకుర్తి: రామగుండం నియోజకవర్గంలో గడిచిన ఐదేళ్లలో జరిగిన అభివృద్ధిని చూసి రానున్న ఎన్నికల్లో ఓటు వేయాలని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. పాలకుర్తి మండలం ఈసాలతక్కళ్లపల్లి గ్రామ శివారులోని శ్రీసమ్మక్క–సారలమ్మ గద్దెల ప్రాంగణంలో ఆదివారం ఏర్పాటు చేసిన మండల స్థాయి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజలే తనకు బలమని, వారి ఆశీర్వాదంతోనే తాను ఈస్థాయికి ఎదిగానని, భవిష్యత్‌లో కూడా తనకు అండగా నిలిచి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరారు. కార్మిక సంఘం నాయకుడు కౌశికహరి, రామగుండం కార్పొరేషన్ డిప్యూటి మేయర్ అభిషేక్‌రావు, వైస్ ఎంపీపీ ఎర్రం స్వామి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మల్లెత్తుల శ్రీనివాస్, కార్పొరేటర్లు కౌశిక లత, బాల రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి ఉత్సవాలు



సుల్తానాబాద్‌లో పూజలు



పెద్దపల్లిరూరల్: రాగినేడులో..

సుల్తానాబాద్: విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పురోహితులు కందుకూరి ఈశ్వరాచార్యులు, పొలాస ప్రదీప్ కుమార్ ఆచార్యులు, నాంపల్లి శ్రీధర్ ఆచార్యులు, విశ్వకర్మ భగవానునికి పూజలు నిర్వహించారు.

పెద్దపల్లిరూరల్: మండలంలోని పలు గ్రామాల్లో విశ్వకర్మ జయంతి జరుపుకున్నారు.

కాల్వశ్రీరాంపూర్: మండల కేంద్రంలోని పాండవుల గుట్ట జగత్‌మౌనీశ్వర ఆశ్రమంలో, పెగడపల్లి, కూనారం, మల్యాల, కిష్టంపేట, వెన్నంపల్లి గ్రామాల్లో విశ్వబ్రాహ్మణుల నేతృత్వంలో విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు చేశారు. జగత్ మౌనీశ్వర ఆశ్రమంలో పీఠాధిపతులు రాజమౌళి ఆచార్యులు విశ్వకర్మ జెండా ఎగురవేశారు.

కమాన్‌పూర్: మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షుడు బొజ్జ రాజసాగర్ ఆధ్వర్యంలో ఆదివారం విశ్వకర్మ జయంతి నిర్వహించారు. స్థానిక హనుమాన్ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విశ్వకర్మ భగవాన్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించి జెండా ఆవిష్కరించారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు.

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీలోని శ్రీవిశ్వకర్మ శివాలయంలో సోమవారం విశ్వకర్మ జయంతి నిర్వహించారు.

గోదావరిఖనిటౌన్: ఆదివారం పట్టణంలోని శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ట్రస్ట్, విశ్వబ్రాహ్మణ సంఘాలు, స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో మూల విరాట్‌లకు పూజలు నిర్వహించారు.

జ్యోతినగర్: విశ్వకర్మ జయంతి సందర్భంగా ఎన్టీపీసీ రామగుండం ప్లాంటులో ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం ప్లాంటులోని సర్వీసు బిల్డింగ్ సమీపంలో పూజలు చేశారు.

ముత్తారం: మండలంలోని ముత్తారం–అడవిశ్రీరాంపూర్ చౌరస్తాలో ఆదివారం విశ్వకర్మ జయంతి నిర్వహించారు.

ధర్మారం: మండలంలోని కొత్తూరు గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం విశ్వకర్మ జయంతి నిర్వహించారు.

విశ్వభారతి విద్యార్థులకు ప్రతిభా పురస్కారం



అవార్డు అందుకుంటున్న నిషిత

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం విశ్వభారతి హైస్కూల్ విద్యార్థులు నేషనల్ లెవల్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో పలు అవార్డులను అందుకున్నారు. ఆదివారం హైదరాబాద్ గచ్చిబౌలిలోని కన్వెన్షన్ హాలులో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన పసుల నిషిత రూ.40వేల నగదుతో పాటు అవార్డు అందుకుంది. అమరీన్, వివేష్, మద్ది చైత్ర, ఈర్ల అక్షయ, గోపు సాయి శ్రీజ, సమీక్ష సర్కార్, వర్షిణి, మేఘన, విధాత్రి మెరిట్ సర్టిఫికెట్స్, అవార్డులు అందుకున్నారు. విద్యాసంస్థల చైర్మన్ బందారపు యాదగిరిగౌడ్, ప్రధానోపాధ్యాయులు తిరుపతి గౌడ్ విద్యార్థులను అభినందించారు.

ఖని అధ్యాపకుడికి బెస్ట్ పేపర్ ప్రజెంటేషన్ అవార్డు



ప్రశంసాపత్రం అందుకుంటున్న రమేశ్

గోదావరిఖనిటౌన్: పట్టణంలోని శాతవాహన యూనివర్సిటీ పీజీ కళాశాల ఫిజిక్స్ విభాగం అధ్యాపకుడు డాక్టర్ రమేశ్ తమిళనాడు సేలంలోని పెరియార్ యూనివర్సిటీ నుంచి భౌతికశాస్త్ర విభాగంలో బెస్ట్ పేపర్ ప్రజెంటేషన్ అవార్డు అందుకున్నారు. ప్రొఫెసర్ వెంకట్‌రాంరెడ్డి, ప్రొఫెసర్ రమణారావు, పీజీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమాకాంత్, అధ్యాపకులు రమేశ్‌ను అభినందించారు.

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపాలి



జెండా ఆవిష్కరణలో గుజ్జుల రామకృష్ణారెడ్డి



కాంగ్రెస్ ఆఫీసు వద్ద జెండా ఆవిష్కరణ

పెద్దపల్లిరూరల్: నిజాం కబంధ హస్తాలనుంచి హైదరాబాద్ సంస్థానానికి విమోచనం కలిగిన రోజును ప్రభుత్వం అధికారికంగా జరపాలని మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమయ్యారని, ఎంఐఎంకు భయపడి వెనుకడుగు వేస్తున్నారని పేర్కొన్నారు. నాయకులు సమ్మయ్య, రాజు, శ్రీనివాసరావు, క్రాంతి, జంగ చక్రధర్‌రెడ్డి, ఫహీం తదితరులున్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో...

కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సురేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం విమోచన వేడుకలు జరిగాయి. మున్సిపల్ మాజీ చైర్మన్ రాజయ్య జెండాను ఎగురవేశారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బీఆర్‌ఎస్, బీజేపీలు విమోచన దినోత్సవాన్ని జరిపేందుకు ముందుకొచ్చాయని విమర్శించారు. నాయకులు సారయ్య, మనోహర్‌రావు, సంపత్, జగదీశ్, రాజు తదితరులున్నారు.

సంఘం సేవలు ప్రతి ఒక్కరికీ అందేలా కృషి

సుల్తానాబాద్‌రూరల్: సహకార సంఘం ద్వారా ప్రతి ఒక్కరికీ సేవలు అందేలా కృషి చేస్తున్నామని సింగిల్‌విండో చైర్మన్ దేవరనేని మోహన్‌రావు అన్నారు. సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులు, ఖర్చులు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సీఈవో రమేశ్ చదివి వినిపించగా అభివృద్ధి తీర్మానాలను డైరెక్టర్లు ఈ సందర్భంగా ఆమోదించారు.

ధర్మాన్ని గెలిపించండి

యైటింక్లయిన్‌కాలనీ: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ధర్మంగా పాలించే వ్యక్తిని గెలిపించాలని రామగుండం నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి గోపు ఐలయ్య యాదవ్ అన్నారు. యైటింక్లయిన్‌కాలనీ ప్రెస్‌భవన్‌లో ఆదివారం ఆయన మాట్లాడారు. రామగుండంలోని అన్నివర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేయడానికి రామగుండం నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థిగా ముందుకు వస్తున్నానని, అన్నివర్గాల ప్రజలు ఆదరించి ఆశీర్వదించాలని ఆయన కోరారు.